తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శనివారం
14 మార్చి 2026

పేజీలు : 12





Follow :


# ఇప్ప పువ్వు సారాపై అసెంబ్లీలో చర్చిస్తాం

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వాఖ్యలపై లోతుగా అధ్యయనం చేస్తాం
- ఎమ్మెల్యే ఇచ్చిన రీసెర్చ్ పేపర్లపై నిపుణులతో విశ్లేషణ చేయిస్తాం
- ఇప్ప పువ్వు సారాపై ఇప్పుడు సమగ్రంగా మాట్లాడలేం
- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- నూతన మున్సిపల్ భవనం ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, మార్చి 13 (జనంసాక్షి) : జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఇప్ప పువ్వు సారాపై చేసిన వాఖ్యలు, అభిప్రాయాలపై లోతుగా అధ్యయనం చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ విషయంగా అసెంబ్లీలో కూడా సమగ్రంగా చర్చిస్తామని వెల్లడించారు. ఇప్పపువ్వు ఆరోగ్యానికి చాలా మంచిదని, ఇప్ప పువ్వుతో చేసే సారా తాగి గతంలో మన పూర్వీకులు వందేళ్లు బతికారని, బ్రిటిష్ పాలకులు వారి స్వార్థం తో నిషేధించిన ఇప్ప పువ్వు సారాను మళ్లీ తీసుకురావాలని, దీనివల్ల అటు ప్రభుత్వానికి ఇటు గిరిజనులకు మిగతా12లో



# అఖిల పక్ష పోరాట సమితికి టీఆర్‌పీ సంపూర్ణ మద్దతు




రేవల్లి, మార్చి 14 (జనంసాక్షి) గొల్లపల్లి- చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిల పక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో 75వ రోజులుగా చేపడుతున్న దీక్ష శిబిరం దగ్గరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ టీఆర్‌పీ (తీన్మార్ మల్లన్న పార్టీ) జిల్లా అధ్యక్షుడు దండే విజయుడు, జిల్లా బృందం సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఆదేశాల తోనే ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు. రైతులకు అవసరమైన చోట రైతులు కోరు కున్న చోట ప్రాజెక్టులు కట్టకుండా రైతులకు అవసరం లేని చోట పక్కనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఏదుల రిజర్వాయర్ ఉండగా మళ్ళీ 50 అడుగుల దూరంలో కేఎల్ఐలో భాగం అని, మళ్ళీ గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్ ఎవరి ప్రయోజనాల కోసం కొత్త రిజర్వాయర్ నిర్మిస్తున్నారని ప్రశ్నించారు. రైతుల పైన చిత్త శుద్ధి ఉంటే రైతులకు నష్టం కలగకుండా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు, కాలువలు పూర్తి చేసి కాలువలను శుభ్రం చేస్తే మేలు జరుగుతుంది కానీ అది చేతకాని పాలకులు వల్ల స్వార్థ ప్రయోజనాలు, కమీషన్ ల కోసం ప్రాజెక్టులు పెట్టి చిన్న, సన్నకారు రైతుల భూముల జోలికి వస్తే తాట తీస్తామని హెచ్చరించారు. త్వరలో టీ ఆర్ పీ పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న కూడా వస్తారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దొడ్ల రాములు, రమేష్ యాదవ్, సునీల్ కుమార్, నాయకులు అబ్దుల్ మహమూద్, జి. రాములు, జిమ్మి శేషయ్య, నితీష్, జెట్టి కృష్ణయ్య, స్వామి, వెంకట్, శ్రీనివాస్, డేవిడ్, గోవింద్ నాయుడు, కళ్యాణ్, కిష్టరాజు, దర్గయ్య, దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచండి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కొల్లాపూర్‌లో సాయికృప ఆసుపత్రి సీజ్



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 13 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, మిగతా12లో

# పేట ఆర్డీవోగా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 13(జనం సాక్షి) : నారాయణపేట ఆర్డీవోగా ట్రైనీ కలెక్టర్ కే.ప్రణయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ నెల 12నుండి ఏప్రిల్ 15 వరకు 5 వారాల కాలపరిమితికి గాను శుక్రవారం అధికారికంగా విధులు, బాధ్యతలు స్వీకరించారు. నారాయణ పేట రెవెన్యూ డివిజన్ అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన ట్రైనీ కలెక్టర్‌ను ఆర్డీవోగా 5 వారాల కాలపరిమితికి గాను నియమించడం జరిగింది. అందుకు గాను ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని 5 వారాల వ్యవధిలో పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మొల్ల జీవితం అందరికి... ఆదర్శం



## ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి 13 జనం సాక్షి తొలి తెలుగు కవయిత్రి మొల్ల జీవితం అందరికి ఆదర్శమని, వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి,అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కుమ్మరి శాలివాహన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల మాంబ జయంతి వేడుకలను శాలివాహనులు ఘనంగా నిర్వహించారు.ముందుగా జిల్లాలోని సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్ల కుమ్మరులను శాలివాహన సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మొల్ల జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి,మొల్ల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే. మేఘా రెడ్డి,మాట్లాడుతూ పండితులకే కాకుండా పామరులకు అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి "మొల్ల మాంబ" గొప్ప దార్శనికురాలని కొనియాడారు. వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ పరశురాం పాల్గొన్నారు.

# ఉగాది పండుగ వస్తున్న ఉపాధి బకాయిలు ఇవ్వరా ?

అమరచింత జనం సాక్షి
మండలంలో కొంకానివానిపల్లి శుక్రవారం నాడు జరుగుతున్న ఉపాధిహామీ కూలీలను ఉద్దేశించి. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ మాట్లాడుతు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పతకం ను కేంద్రం లోని బీజేపీ పేరు విబిజి రామ్గా పేరును మార్చుతు కేంద్రం 90%రాష్టం 10% నిధులను భరించే నిబంధనలను మర్చి కొత్త చట్టం తేవడం ద్వారా కేంద్రం 60% రాష్ట్రశీ 40%నిధులను భరించలనే దానితో రాష్ట్రలల్లో ఆదాయంలు తగ్గుతున్న తరుణంలో ఇవిదంగా అదనంగా కేంద్రం బారాలు మోపడం సిగ్గు మాలిన చర్య గా ఉన్నదని దుయ్యా బాట్టరు. పనిముట్లు తట్ట పారా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు ఇవ్వాలని డీమాండ్ చేశారు. వామ పక్షాల మద్దతుతో వచ్చిన ఉపాధి పతకం ను బీజేపీ క్రమేన నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్ను తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కె. శంకర్ మొగిలిన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టును ఖండిస్తున్నాం

**- దారమోని గణేష్**

కల్వకుర్తిరూరల్,మార్చి 13,(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ రెడ్డిసర్కారు ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న నిరుద్యోగులకు ఇస్తానన్న ఉద్యోగ క్యాలెండర్,2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని శుక్రవారం నిరుద్యోగ జేఏసీ చలో హైదరాబాద్ ముఖ్యమంత్రి కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చిననేపథ్యంలో,కల్వకుర్తి బిఆర్ఎస్ నాయకులు దారమోని గణేష్,నక్క ప్రదీప్,బుశిపాకుల రామకృష్ణ,బండి నారాయణ మూర్తి,జోగు విష్ణు ముందస్తు అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.

## ముడుమాల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సియంఒ శ్రీ రాజేంద్ర కుమార్



కృష్ణ, మార్చి 13 (జనం సాక్షి): కృష్ణ మండలంలోని ముడుమాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కమ్యూనిటీ మొబైలైజేషన్ అధికారి రాజేంద్ర శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.భవిత కేంద్రం వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, తరగతి గది బోధ న, విద్యార్థుల సామర్థ్యములు, మధ్యాహ్నం భోజనము, పాఠశాల వాతావరణంను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేతి వ్రాతను, పఠన సామ ర్థ్యాన్ని, మౌఖిక గణిత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, జ్యోతి, పద్మావ తమ్మ, వాలశీటీర్ శిరీష, అఖిల, సర్వీస్ పర్సన్ సోఫి,శివమ్మ, ఆయా అంజమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ,నర్సమ్మ, సురేఖ, హఫీజ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలి

కృష్ణ, మార్చి 13 (జనం సాక్షి): మండలం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం మార్చి 09 నుండి ఏప్రిల్ 10 వరకు నిర్వహించబడుతుందని మండల పశు వైద్య అధికారి రమణ సిద్ధార్థ కుమార్ తెలిపారు. శుక్రవారం కుసుమూర్తి గ్రామంలో గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు సీనియర్ వైద్య అసిస్టెంట్ లింగప్ప తెలిపారు. గాలికుంటు గ్రామంలో సుమారు 150 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు ప్రతి ఒక్క రైతు తమ పశువులకు తప్పనిసరి గాలికుంటు టీకాలు వేయాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లింగప్ప, ఉప సర్పంచ్ మల్లింగా, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## మహిళా సాధికారతే సమాజ ప్రగతికి నాంది

**అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు**

నాగర్ కర్నూల్, మార్చి 13 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారులు అందరికీ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా మహిళా సిబ్బందికి థగ్ ఆఫ్ ఫర్ క్రీడను నిర్వహించారు. మహిళా సిబ్బంది అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అదేవిధంగా నేటి కాలంలో మహిళలు విద్య, వైద్యం, పరిపాలన, రక్షణ, క్రీడలు, సాంకేతిక, రంగాలు సహా అన్ని విభాగాలలో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది ధైర్యం నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకు విశేషంగా సేవలు అందిస్తున్నారని, శాంతి భద్రతలను కాపాడడంలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, విధుల్లో ఉన్న సవాలను ధైర్యంగా ఎదుర్కొంటూ మహిళా సిబ్బంది సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలరని, జిల్లా పోలీస్ శాఖలో విశేష సేవలు అందిస్తున్న మహిళలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎం హెచ్ ఓ, జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ గీతాంజలి, వైద్య సిబ్బంది, నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావ్, అశోక్ రెడ్డి, ఆర్ఐ జగన్, సబ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్, గౌస్ పాషా, రజిత, రమాదేవి, లలితా జిల్లాలో ఉన్న మహిళా అధికారులు పాల్గొన్నారు.



## పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన



నారాయణపేట మార్చి13(జనం సాక్షి): నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు.

పిల్లలు,మహిళలపై లైంగిక వేధింపులు నేరం అనే అంశంపై 8, 9వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ సపోర్ట్ పర్సన్ నాగలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ లైంగిక వేధిం పుల గురించి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తూ ధ్యానము మెడికల్ చట్టాల గురించి వివరించారు.ఎవరైనా లైంగి కలకు వేధింపు చేస్తే 100,1098,101 నెంబర్లకు ఫోన్ చేసినచో వారి ఫోన్ నెంబర్లు గోప్యంగా ఉంచుతారని తెలియజేశారు. 18 ఏళ్లలోపు పిల్లలను లైంగిక వేధింపులు, దోపిడీ నుండి రక్షించడానికి రూపొందించబడిన కఠిన మైన చట్టం 2019 సవర ణలతో, ఇది అత్యాచారానికి మరణశిక్ష లేదా జీవిత ఖైదును విధిసు ్ందనీ తెలి పారు. ఇది బాధితుల వివ రాలను గోప్యంగా ఉంచుతూ, వేగవంతమైన విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేస్తుందన్నారు.

పోక్సో చట్టం 2012 ముఖ్య వివరాలు పిల్లలపై జరిగే శారీరక, మానసిక, లైంగిక వేధింపులను అరికట్టడం. 18 సంవత్సరాల లోపు బాలురు,బాలికలు ఇద్దరికీ ఈ చట్టం సమానంగా వర్తిస్తుందన్నారు. ఒకసారి చట్టం కఠిన కారాగార శిక్ష కనీసం 7-10 ఏళ్లు నుండి మరణశిక్ష లేదా జీవిత ఖైదు వరకు విధించవచ్చునని తెలిపారు. కేసు నమోదైన ఏడాదిలోపు విచారణ పూర్తి చేయాలనీ తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో భరోసా సెంటర్ నుండి రాధిక అశ్విని, ఉపాధ్యాయ బృందం భాను ప్రకాష్ శిరీష శ్రీదేవి లక్ష్మణ్ మధుసూదన్ పాల్గొన్నారు.

## గురుకులలో ఫుడ్ కమిషన్ చైర్మన్ తనిఖీలు



కల్వకుర్తిరూరల్,మార్చ్ 13,(జనంసాక్షి): నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని జెపి నగర్ గురుకుల విద్యాలయం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు శారద ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం ఆహార తయారీకి ఉపయోగిస్తున్న సరుకులను, వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థితో మాట్లాడి ఆహార నాణ్యత గురించి ఆరా తీశారు. ఆరోగ్యం కొరకు తీసుకుం టున్న చర్యలు వైద్య పరీక్షల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. కౌమార దశలో సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని తప్పకుండా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అదేవిధంగా నీటి సౌకర్యం మరుగుదొడ్లు వంటగది శుభ్రంగా లేవని అసహనం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి పరీక్షల్లో మీ ఆత్మవిశ్వాసమే విజయం

శ్రీరంగాపూర్ మార్చి 13 జనం సాక్షి.
నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో వనపర్తి జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు పి.శంకర్ గౌడ్ సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. మీరు కష్టపడి చదివిన విషయాలను ధైర్యంగా, స్పష్టంగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని తెలిపారు. ప్రశాంతంగా పరీక్ష రాస్తూ ముందుగా సులభమైన ప్రశ్నలను అటెంప్ట్ చేయాలని సూచించారు. హాల్ టికెట్ నంబర్‌ను స్పష్టంగా రాసి ఒకటి రెండు సార్లు పరిశీలించుకోవాలని, ప్రశ్న నంబర్లు సరిగా



నమోదు చేయాలని అన్నారు. చాలా మంది విద్యార్థులు ఈ చిన్న పొరపాట్ల వల్ల మార్కులు కోల్పోతారని పేర్కొన్నారు.జవాబుల్లో ముఖ్యమైన అంశాలను అండర్‌లైన్ చేయడం వల్ల పరీక్షకులకు స్పష్టంగా అర్థమవుతుందని చెప్పారు. ప్రతి ప్రశ్నకు తక్కువ పదాల్లో సరైన సమాధానం రాయడానికి ప్రయత్నించాలని సూచించారు. పెద్దగా చాటుగా రాయడం కంటే విషయం స్పష్టంగా, సూటిగా రాస్తే మంచి మార్కులు పొందవచ్చని తెలిపారు.గైడ్లపై పూర్తిగా ఆధారపడకుండా స్వయంగా అర్థం చేసుకుని రాయడం అలవాటు చేసుకోవాలని, ఏ ప్రశ్నను కూడా వదిలేయకుండా ప్రయత్నించాలన్నారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటివని పేర్కొంటూ పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ విజయవంతమైన ఫలితాలు రావాలని ఆకాంక్షిస్తూ తన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఈద్గా దగ్గర ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన చైర్మన్ జింకర్ సువర్ణ, రవి యాదవ్

అమరచింత జనం సాక్షి
అమరచింత మున్సిపాలిటీ ఏడో వార్డులో రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ ప్రజలకు ప్రత్యేక ప్రార్థనలకు ఈగ దగ్గర ఉన్న పిచ్చి మొక్కలను ఆ ప్రదేశాన్ని అంతట శుభ్రత చేసిన మున్సిపాలిటీ చైర్పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్ అదేవిధంగా వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ ఏడో వార్డు కౌన్సిలర్ మాధవి. ప్రజల సమస్యల ఇబ్బందులను తెలుసుకొని వెంటనే స్పందించి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ తోఫిక్ ప్రసన్న కాలనీవాసులు పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనుల పురోగతి పరిశీలన

**డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి**

మహబూబ్‌నగర్ రూరల్ మార్చి 13 (జనం సాక్షి)
మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పర్యవేక్షణలో 22, 44 డ 45 డివిజన్లలో మెట్టు గడ్డ, టీచర్స్ కాలనీ, పంచముఖీ కాలనీల్లో పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రామంజుల రెడ్డి 22వ, 44వ 45వ డివిజన్లలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను స్థలంలో పరిశీలించారు. ముఖ్యంగా 22, 44 డ 45 డివిజన్ల పరిధిలోని మెట్టు గడ్డ, టీచర్స్ కాలనీ, పంచముఖీ కాలనీల్లో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ వ్యవస్థలు, పార్కుల సమస్యలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీసీ రోడ్ల పనులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, పార్కుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ప్రజల ఇబ్బందులను తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని, 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో 22వ డివిజన్ కార్పొరేటర్ మర్రి జ్యోతి రాఘవ రెడ్డి, 44వ డివిజన్ కార్పొరేటర్ విఠల్ రెడ్డి, 45వ డివిజన్ కార్పొరేటర్ సల్మాన్ షరీఫ్, 23వ డివిజన్ రమేష్ రెడ్డి, వర్ద రవి, సందీప్, వెంకట్ రెడ్డి తదితర మున్సిపల్ సిబ్బంది, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్**



నారాయణపేట మార్చి 13(జనం సాక్షి): పారిశుద్ధ్యం పట్ల అందరూ శ్రద్ధ తీసుకోవాలని ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనీ నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రజలకు సూచించారు. శుక్రవారం 18వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా వార్డు కౌన్సిలర్ రవితేజ యాదవ్ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా పారిశు ధ్యంపై వార్డు ప్రజలతో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం సిబ్బం ది,ప్రజలు పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎవరి ఇంటి పరిసరాలు వారు శుభ్రంగా ఉంచు కోవా లని చెత్తను రోడ్డుపై వేయ కుండా చెత్త ట్రాక్టర్లలో వేసి శుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు.మున్సిపల్ సిబ్బంది పారిశుధ్యం పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రవితేజ యాదవ్ మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య ఉందని వాటిని పరిష్కరిం చాలని చైర్ పర్సన్ కొండా శ్వేతను కోరారు.సమస్యల పరిష్కా రానికి కృషి చేద్దామ ని ఆమె తెలిపారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ సిబ్బం ది ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ టెంకాయల టెండర్ అడ్డుకున్న గ్రామస్తులు

కృష్ణ, మార్చి 13 (జనం సాక్షి):కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామంలో శ్రీ స్వయంభు లక్ష్మి వేంకటేశ్వర జాతర సందర్భంగా శుక్రవారం దేవాదాయ శాఖ ఈవో శ్యాంసుందర్ ఆచారి, టెంకాయల టెండర్ నిర్వహిస్తుండగా ఆలయ అభివృద్ధిలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ టెంకాయల టెండర్ ను గ్రామస్తులు అడ్డుకున్నారు. దేవాలయ పనులు మరమ్మతులు, పనులు చేయకపోవడం పై మండి పడ్డారు. దేవాలయానికి వస్తున్న ఆదాయం గురించి సరిగ్గా లెక్క పత్రాలు చూపించకపోవడం,నిధులు ఉన్నా ఆలయాన్ని అభివృద్ధి చేయక పోవడాన్ని నిలదీశారు.ఆలయఆదాయం,అభివృద్ధి పనులపై స్పష్టం చేసేవరకు టెంకాయ టెండరు బహిరంగ వేలం చెయవద్దని గ్రామస్తులు అడ్డుకున్నా రు.దాంతో టెంకాయల వెలాన్ని వాయిదా వేశారు. , ఈవో శ్యామసుందర్ ఆచారి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గ్రామ పెద్దలు, క్లర్క్ రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**వైద్యాధికారిని డాక్టర్ వాణి**

నాగర్ కర్నూల్, మార్చి 13 (జనంసాక్షి):
సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వాణి అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో హాస్టల్‌వెల్ఫేర్ ఆఫీసర్ పి.తరంగిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. రోజురోజుకు ఎండలు పెరిగిపోతుండడంతో వడదెబ్బకు గురయ్యే ఆస్కారం ఉందని విద్యార్థులు మంచినీటిని ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఒంటిపూట బడులు ప్రారంభమైన తర్వాత అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం బయటకు వెళ్లకూడదని తెలిపారు. డాక్టర్ సాయి శ్రీ, హెల్త్ అసిస్టెంట్ కవిత, ఆశావర్కర్లు రేణుక, కమరున్నీసా, మహేశ్వరి పాల్గొన్నారు.

# లోకిరేవు రోడ్డు బాధితులకు త్వరలో ఇళ్ల పట్టాలు

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల, మార్చి 13 (జనంసాక్షి): నవాబుపేట మండలం లోకిరేవు రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు త్వరలోనే ఇళ్ల పట్టాలు అందజేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. శు క్రవారం జడ్చర్ల క్యాంపు కార్యాలయంలో నవాబ్‌పేట్ మండలానికి చెందిన 50 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం లోకిరేవు రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన వారికి 75 గజాల స్థలం ఇస్తానని చెప్పి గత ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. త్వరలోనే కలెక్టర్‌తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మండల అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజాపాలన – 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి అర్హుడు ప్రభుత్వ పథకాలు పొందేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, మండలాభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పీఎం నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం



కల్వకుర్తిరూరల్,మార్చ్ 13,(జనంసాక్షి): నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి బిజెపి కల్వకుర్తి మండలశాఖ ఆధ్వర్యంలో పాలభిషేకంచేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కల్వకుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి రైతుకుపెట్టుబడి సహాయం కింద 2000/ అందించే ప్రధానమంత్రికిసాన్ సమ్మాన్ నిధిపథకం 22వ విడత నిధులనువిడుదల చేస్తున్న సందర్భంగాప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలుపుతూ..ఈ పథకం ద్వారా రైతులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేరుగా వారి అకౌంట్ కే జమ చేయడం వలన రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ పథకంలో ఇలాంటి అవకతవకలు జరగకుండా నరేంద్ర మోడీ గారు జన్ ధన్ బ్యాంకు ఖాతాలురైతులకు ఓపెన్ చేయించి వారికే డబ్బులు నేరుగా ఇవ్వడం విప్లవాత్మకమైన మార్పు తో ఈ పథకం అమలు చేస్తున్నారు. రైతుల ఆదాయం రెట్టింపు కోసంకేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు దేశ వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడు తున్నాయని తెలిపారు. రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాలను బలోపేతం చేయడంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సహాయం అందిస్తున్న భారత ప్రభుత్వం,నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో11వ వార్డు బిజెపి కౌన్సిలర్ రామకృష్ణ,బిజెపి జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, బిజెపి సీనియర్ నాయకులు గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,మండల ఉప అదెక్షుల్లు బాలకృష్ణ, రాజశేఖర్, లిగారెడ్డి,చింటూ,ఆనంద్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

నిజాంపేట్ మార్చ్ 13 (జనం సాక్షి) నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్న విద్యార్థులు ప్రతి సంవత్సరము జరుపు కోవడం సహజమే వారి మనో భావన కోటి విద్యార్థులతో పంచుకుంటూ సంబ రపడ్డారు మేము కూడా ఉపాధ్యాయులు ఎంతో గర్వించేలా విద్యార్థులను తీర్చి తీరుతారని మేము ఈ స్వయం పరి పాలన దినోత్సవ సందర్భంగా మా ఉపాధ్యాయులను పాదాభినందనాలు తెలియజేస్తున్నాము. డీఈవోగా సాయి ప్రణీత్, ఎంఈఓ వినయ్ ఉపాధ్యాయులు హర్షవర్ధన్ విక్రాంత్ సాత్విక్ అఖిల్ వేదంశ శ్రీనిధి మను శ్రీ స్పందన అవంతిక హర్షవర్ధన్ నిఖిల్ చంకీ రవి మణికంఠ విష్ణువర్ధన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అన్నారు.

## భారతినగర్‌లో అభివృద్ధిపై కమిషనర్‌తో భేటీ



రామచంద్రాపురం,మార్చి 13(జనం సాక్షి)భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గురువారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి డివిజన్‌కు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బాంబే కాలనీ రైతు బజార్‌లో దుకాణాల కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరినట్లు ఆమె తెలిపారు. అలాగే భారతినగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న హెచ్ఎండబ్ల్యూ ఎస్ ఎస్‌బీ పనులను త్వరగా ప్రాసెస్ చేసి సంబంధిత శాఖకు పంపించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి వెల్లడించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైనా వేల

నిజాంపేట, మార్చి 13 (జనం సాక్షి)
మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డి ఈ ఓ గౌతమ్, ఎం ఈ ఓ సాత్విక్, ప్రధానోపాధ్యాయులు హారిక గా బాధితులు స్వీకరించి పాఠశాలలో విద్య బోధన చేశారు ఈ సందర్భంగా ప్రాథమిక ఉపాధ్యాయులు సాగరిక మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా తెలుసుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగపడుతుందన్నారు అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేసే టీచర్లు ఆయాలు వంట సిబ్బంది కి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఘనంగా జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం



కొల్చారం, మార్చి 13, (జనం సాక్షి): కొల్చారం మండల కేంద్రంలో ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి ఒక రోజు పాటు పాఠశాల ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించారు. తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుల బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన . కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మధు జీ జన్మదిన్ ముబారక్...

### ఢిల్లీలో ఖర్గే ఆశీస్సులు తీసుకున్న నీలం మధు

### ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలు మరింత బలంగా తీసుకెళ్లండి..



పటాన్చెరు మార్చి13(జనంసాక్షి)
మధుజీ జన్మదిన ముబారక్ అంటూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 14న తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం నీలం మధు ముదిరాజ్ ఢిల్లీ రాజాజీ మార్గ్ లోని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే నీలం మధును ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. బీసీల సంక్షేమం, రాజకీయ అవకాశాలు, సామాజిక స్థితిగతులు, రానున్న రోజుల్లో పార్టీ, ప్రభుత్వ అవకాశాలపై చాలా సేపు ఆయన మాట్లాడారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్తూ ప్రజలతో మమేకం కావాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి నాయకుడికి పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రజా పాలనలో వేప చెట్టు నరికివేత

**కొన్ని సంవత్సరాలుగా నీడనిచ్చిన వేప చెట్టును తొలగించడంపై పలు గ్రామాల ప్రజలు ఇదేం పాలకవర్గం అని వాపోతున్నారు**



కొల్చారం, మార్చి 13, (జనం సాక్షి): మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద 765 డి నేషనల్ రహదారి ప్రక్కన ఉన్న కొన్ని సంవత్సరాల నాటి వేప చెట్టును కొట్టివేశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎంతోమంది పాదాచారులకు నీడనిచ్చే చెట్టును కొట్టేశారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు నీడనీచ్చే వేప చెట్టును తొలగించడంపై చెట్టు ఏం పాపం చేసిందని ఇదేం పాలకవర్గం అని పాదాచారులు వాపోతున్నారు. నీడను ఇచ్చే చెట్టును తొలగించడంపై గ్రామ సర్పంచ్ వివరణ:లి గ్రామ అభివృద్ధిలో ప్రజల మేలు కొరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాదచారులకు రోడ్డు ఇరుకుగా ఉంటున్నందున పాదాచారుల మేలుకొరకు రోడ్డు వెడల్పు చేయుటలో భాగంగా అటవీశాఖ అనుమతితో గ్రామసభ లో తీర్మానం మేరకే బస్టాండ్ వద్ద ఉన్న వేప చెట్టును తొలగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ దేవన్న శేఖర్ తెలిపారు.



# గో వృషభ కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న.. కళ్యాణ మహోత్సవంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి దంపతులు



నాగర్ కర్నూల్, మార్చి 13 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో నిర్వహించిన గో వృషభ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, సతీమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు గోపూజ నిర్వహించి, గోమాతకు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, స్థానిక కౌన్సిలర్స్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తాం

### - ఎమ్మార్వో శ్రీనివాసులు



నిజాంపేట, మార్చి 13 (జనం సాక్షి) నిజాంపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నుండి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించాలని గౌరవ మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిస్తామని ఎమ్మార్వో తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కారం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు.

# అమీన్ పూర్ సీఐని కలిసిన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు



సంగారెడ్డి, మార్చ్ 13 (జనం సాక్షి) బీరంగూడ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో శు క్రవారం అమీన్పూర్ సిఐ నరేష్ కలిశారు. ఈ సందర్భంగా సిఐకి శాలువాతో సత్కరించి పూల గుచ్చం అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. బీరంగూడ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామాల అభివృద్ధి కి కృషి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమీన్ పూర్ ఎస్సై విజయరావును కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ మాట్లాడుతూ... కమిటీకి సీఐ సూచించిన సలహాలు విలువైవనవని కచ్చితంగా మంచి ప్రణా ళికతో ముందుకువెళ్లి శాశ్వత అభివృద్ధి ని సాధించే దిశగా కమిటీ ముం దుకు వెళ్తుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధక్షులు పిర్జపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్య , కార్యదర్శి బంటు రమేష్, దండు జ్ఞానేశ్వర్ ,కోశాధికారి బంటుశివ , కార్యవర్గ సభ్యులు బంటు ప్రవీణ్, ఎడ్ల అశోక్ పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాధికారి ఉమారాణి

కొల్చారం, మార్చ్ 13, (జనం సాక్షి) : మార్చ్ 2026 సంవత్సరానికి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి ఉమారాణి తెలిపారు. కొల్చారం మండలంలో మొత్తం నాలుగు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో కలిపి మొత్తం 690 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులు అన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతమైన మరియు అనుకూలమైన వాతావరణంలో పరీక్షలు రాయడానికి తగిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు కూడా సహకరించాలని మండల విద్యాధికారి ఉమారాణి తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



కల్వకుర్తిరూరల్,మార్చ్ 13,(జనంసాక్షి):-కల్వకుర్తినియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామం దాసరి బాచన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని పంజుగుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్నఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఖాజా గారు,శివ,కృష్ణయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్‌ని కలసిన రెడ్ క్రాస్ కార్యవర్గం

నాగర్ కర్నూల్, మార్చి 13 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గం అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా చైర్మన్ ఆకుతోట సాయిబాబు నాగర్ కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. త్వరలో బ్లడ్ బ్యాంకు భవనమును విజిట్ చేయనున్నట్లు తెలిపారు. చైర్మన్ ఆకుతోట సాయిబాబు తో పాటు వైస్ చైర్మన్ రాధాకృష్ణ, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు రమేష్ రెడ్డి, ట్రెసరర్ కృష్ణారావు కలెక్టర్ ను కలిసారు.



# గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### మహిళా సమైక్య భవనానికి సర్పంచ్ భూమి పూజ

ఊర్కొండ మార్చి 13, ( జనం సాక్షి ) ; తెలంగాణలో మహిళా సంఘాలను బలోపేతం చేసే లక్ష్యంతో, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు స్వీకారం చుట్టిందని నర్సంపల్లి సర్పంచ్ శైలజ శ్రీశైలం అన్నారు. 10 లక్షల వ్యయంతో మహిళా సంఘం భవన నిర్మాణానికి శుక్రవారం రోజు భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారశీతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, భవనం మహిళ అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,వార్డు మెంబర్స్ చెదురుపల్లి విజయ్ కుమార్ . అంజయ్య ,స్వరూప, బాలస్వామి ,లక్ష్మి, రేవతి, ఏఈ మహేందర్ ,పంచాయతీ కార్యదర్శి నస్రీన్



,పోచయ్య గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు సీతమ్మ , బుక్ కీపర్ పరమేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ కలమ్మ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరెడ్డి వెంకటరెడ్డి కాశయ్య జైపాల్ రెడ్డి చిమ్ముల రామ్ రెడ్డి యాదయ్య వెంకటయ్య ఎ. నిరంజన్ జంగయ్య చిన్న గ్రామ ప్రజలు గ్రామ మహిళలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు పరి శుభ్రతే ప్రజల ఆరోగ్యం

### నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్



తూప్రాన్ మార్చ్ 13 (జనం సాక్షి): తూప్రాన్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్‌లో ఫ్రైడే డ్రైడేలో భాగంగా శుక్రవారం ఉదయం అధికారులతో పారిశుద్ధ కార్మికులతో నాలుగో వార్డుల్లో పరిశుభ్రతను పరిశీలించిన కౌన్సిలర్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో వార్డులో పర్యటిం చారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వార్డులో పరిశుభ్రత ముఖ్యమని వార్డులోని అన్ని సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తానని అన్నారు. వార్డు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని చుట్టుపక్కల పరిశుభ్రత ఉంచా లని ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని అన్నారు. పరిశుభ్రత ఉంటే ప్రజల ఆరోగ్య భద్రత ఉంటుందని అందుకని అందరూ సమయస్ఫూర్తితో సహకరి ంచి వార్డు యొక్క అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి విజయవంతం చేయాలని నాలుగో వార్డ్ యువకులకు మహిళలకు నాయకులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డ్ స్పెషల్ ఆఫీసర్ జూనియర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్ అంగన్వాడి వర్కర్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, సామాగ్రి అందజేత



కోహెడ మార్చి 13 (జనంసాక్షి): మండలంలోని వింజపల్లి గ్రామంలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, అలాగే సామాగ్రి ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ అందజేశారు. అందరు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదు వుతున్న విద్యార్థులకు నేటి నుండి ప్రారంభమయ్యే పరీక్షలు బాగా రాసి భవిష్యత్ లో ఉన్నత చదువులు చదివి జీవితం లో మంచి రంగాలలో రాణిం చాలని అన్నారు. అలాగే విద్యార్థులు పరీక్ష సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి వింజపల్లి నుండి కోహెడ మండలంలోని పరీక్ష సెంటర్ వరకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తానని గ్రామ సర్పంచ్ అన్నాడి శ్రీజ-జీవన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరత అనే విష ప్రచారాన్ని నమ్మవద్దు

### శివంపేట తహసిల్దార్ కమలాద్రి



శివ్వంపేట మార్చి 13 జనంసాక్షి : గ్యాస్ కొరత ఏర్పడిందని సోషల్ మీడియా ప్రచారమాధ్యమాల ద్వారా జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని శివంపేట తహసిల్దార్ కమలాద్రి పేర్కొన్నారు. శుక్రవారం అయిన మండల కేంద్రమైన శివంపేటలో ఉన్న గ్యాస్ గోదాం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో గృహ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, గ్యాస్ లేదని తప్పుడు వదంతులు ఏవైతే ఉన్నాయో వాటిని, ప్రజలు గానీ, వినియోగదారులు గాని నమ్మవద్ద న్నారు. అవసరములకు కావలసిన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉ న్నాయని, ఎవరును భయభ్రాంతులకు గురికాకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో ఆయన వెంట ఆర్ఐ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పలు గ్రామాలకు రూ.2 కోట్ల ఎన్ఆర్ఈజిఎస్ నిధులు

### - సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి టౌన్ మార్చి 13 (జనం సాక్షి) సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. మంజూరైన ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు రేపటి నుంచే ప్రారంభం కానున్నాయని ఆయన చెప్పారు. రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ , ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఇదిలా ఉండగా, సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.2 కోట్లు నిధులు



మంజూరు చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కి స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## 77 మందిఔట్సోర్సింగ్ సిబ్బందికి కాల పరిమితి పెంపు




### - మున్సిపల్ సమావేశంలో తీర్మానాలు

తూప్రాన్ మార్చి 13 (జనం సాక్షి) :

తూప్రాన్ మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశంలో చైర్మన్ బొంది రజని రాఘవేంద్ర గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు తీర్మానాలు చేసినట్లు వివరించారు. మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 77 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది యొక్క కాలపరిమితి 01.04.2026 నుండి 31.03.2027 వరకు పొడిగిం చుటకు వేతనాలు ఈ ఎస్ ఐ, ఈపీఎఫ్ అయ్యే 1,80,88,752 రూపాయలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మున్సిపల్ పరిధిలో ఎలక్ట్రికల్ విభాగా నిర్వహణకు గాను 12,00,000 రూపాయలకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. మున్సిపల్ పరిధిలో ఒక సంవత్సరానికి పారిశుధ్య నిర్వహణకు గాను 12,00,000 రూపాయలకు ఆమోదం తెలిపినట్టు చెప్పారు. స్ట్రీట్ లైట్స్ మెయింటినెన్స్ గాను 12,00,000 రూపాయలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ నిర్వహణకు గాను 3,00,000 రూపాయలకు ఆమోదం తెలిపినట్టు చెప్పారు. కవతీషనర్ విధి నిర్వహణలో వివిధ సమావేశాలకు హాజరు అవ్వుటకు కారు ఏర్పాటుకు గాను నెలకు రూ.33,000ల చొప్పున సంవత్సరానికి 3,96,000 ల రూపా యలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. గౌరవ చైర్ పర్సన్‌కి అత్య వసరముగా వివిధ ప్రదేశాలలో సమావేశాలకు హాజరు అవడానికి నెలకు రూ.33,000 ల చొప్పున ఒక సంవత్సరానికి 3,96,000 ల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగినది. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల నర్సాపూర్ చౌరస్తా వద్ద గతం లో నిర్మించిన ఐ- ల్యాండ్ కు పెయింటింగ్, లైటింగ్ మరియు గ్రీనరీ ఏర్పాటు చేయుటకు గాను 5,00,000ల రూపాయలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మున్సిపల్ పరిధిలో వాటర్ సప్లయ్ విభాగానికి ఒక్క సంవత్సర మెయింటెనెన్స్ గాను 12,00,000ల రూపాయలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మున్సిపల్ కార్యాలయానికి అవసరమైన కొనుగోలుకు మరియు ఫైల్స్ జిరాక్స్ చేయించడానికి ఒక్క సంవత్సరానికి గాను 5,00,000ల రూపాయలకు ఆమోదం తెలిపారు. మున్సిపల్ కార్యాలయమునకు నైట్ వాచ్మెన్‌గా విధులు నిర్వహించుటకు ఒక నైట్ వాచ్మెన్‌కు నెలకు 10,000ల రూపాయల చొప్పున సంవత్సరానికి 1,20,000 ల రూపాయలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో పని చేయుచున్న పారిశుధ్య, ఎలక్ట్రీషియన్, వాటర్ సప్లై, కార్యాలయ సిబ్బందికి ఈఎస్ ఐ, ఈపీఎఫ్ బిల్ జెనరేట్ చేయించుటకు ఒక్క నెలకు 6000 ల చొప్పున 12 నెలలకు గాను 72000ల రూపాయలకు ఆమోదం తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులకు జీఎస్టీ, ఐటీ చలాన్ ఫైలింగ్ చేయించుటకు గాను నెలకు 8000 ల చొప్పున 12 నెలలకు గాను 96,000 ల రూపాయలకు ఆమోదం తెలిపారని చెప్పారు. మున్సిపల్ పరిధిలో ఉన్న 60 పోల్లకు స్ట్రిప్ లైట్స్ కొనుగోలు చేసి అమర్చుటకు గాను 3,00,000ల రూపాయలకు ఆమోదం తెలిపారు. మున్సి పల్ పరిధిలో అన్ని వార్డులలో నూతనంగా నిర్మించేటటువంటి ఇండ్లు అన్ని కూడా భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్స్ మెయింటెయిన్ చేయుటకు గాను ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మున్సిపల్ పరిధిలో గల 10వ వార్డు బ్రాహ్మణ పల్లిలో వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించుటకు గాను 95,000 ల రూపాయలకు ఆమోదం తెలిపారు. మున్సిపల్ పరిధిలో గల 3వ వార్డు లో హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేయుటకు గాను 3,00,000 ల రూపాయలకు ఆమోదం తెలిపారు. మున్సిపల్ పరిధిలో గల అన్ని వార్డు లలో డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ రిపేరు చేయించుటకు గాను 12,00,000 ల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగినది. పైన పేర్కొనబడినా అంశాలపై కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు.



## గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయ కేంద్రంపై దాడి కేసు నమోదు

తూప్రాన్ మార్చి 13 (జనం సాక్షి):

గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయిస్తున్నారని సమాచారంతో గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమా చారం మేరకు తూప్రాన్ ఎస్ఐ జ్యోతి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధి కారి డాక్టర్ జ్ఞానేశ్వర్ కలిసి మహావీర్ ఐస్ క్రీమ్ సెంటర్ పై అకస్మిక దాడి నిర్వహించి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. తనిఖీ సమయంలో గడువు ముగిసిన పలు ఆహార పదార్థాలు నిల్వ ఉంచి విక్రయానికి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించారు. స్వతంత్ర మధ్య వర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత ఆహార భద్రత చట్టాల ప్రకారం విచారణ చర్యలు ప్రారంభించబడినవి. ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా స్వాధీనం చేసిన గడువు ముగిసిన ఆహార పదార్థాలను అక్కడికక్కడే నాశనం చేసినట్టు చెప్పారు. ఈ కేసులో ప్రతి వాది పేరు మహావీర్ పై కేసు నమోదు చేశా మని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## గ్యాస్ కొరత అనే విష ప్రచారాన్ని నమ్మవద్దు

శివ్వంపేట మార్చి 13 జనంసాక్షి : గ్యాస్ కొరత ఏర్పడిందని సోషల్ మీడియా ప్రచార మాధ్యమాల ద్వారా జరుగుతున్న ప్రచారం లో నిజం లేదని శివంపేట తహ సిల్దార్ కమలాద్రి పేర్కొన్నారు. శుక్రవారం అయిన మండల కేంద్రమైన శివంపేటలో ఉన్న గ్యాస్ గోదాం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో గృహ అవస రాలకు అనుగుణంగా గ్యాస్ నిల్వలు ఉన్నా యని, గ్యాస్ లేదని తప్పుడు వదంతులు ఏవైతే ఉన్నాయో వాటిని, ప్రజలు గానీ, వినియోగదారులు గాని నమ్మవద్ద న్నారు. అవసరములకు కావలసిన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉ న్నాయని, ఎవరును భయభ్రాంతులకు గురికాకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో ఆయన వెంట ఆర్ఐ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.పి.జి సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు



## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో మార్చి 13 జనం సాక్షి
జిల్లాలోని గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేరకు సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం ఎల్.పి.జి సరఫరా, వ్యవసాయ పంటలకు సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ కు సంబంధించి రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సమీక్ష నిర్వహించారు. గృహావసరాలకు వినియోగించే ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, గృహావసరాలకు, విద్యాలయాలకు, వైద్య ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎల్.పి.జి. 15 రోజులకు బదులు 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగింది తప్ప ఎక్కడ సమస్య లేదని తెలిపారు. కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి, ఇరిగేషన్ సి.ఈ. నాగేందర్, ఎస్.ఈ. చంద్రశేఖర్, ఈఈ కేశవ రావు, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, వ్యవసాయ అధికారి ఆంజనేయులు, హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్,ఈ. ఈ మిషన్ భగీరథ యం.డి. అంజాద్ పాషా పాల్గొన్నారు.



## వంట గ్యాస్ సమస్యలపై కంట్రోల్ రూమ్ నెంబర్: 9391942254

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 13 (జనం సాక్షి): జిల్లాల్లో గృహావసరాలకు ఎల్.పి.జి సిలిండర్ల ఎలాంటి కొరత లేదు... జిల్లాలో 3,84373 కనెక్షన్లు కలవు
16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. వంట గ్యాస్ సమస్యలపై కంట్రోల్ రూమ్ నెంబర్. 9391942254 కు ఫోన్ చేయాలన్నారు. హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి 44 సిలిండర్లను సీజ్ చేసినట్టు తెలిపారు. సోషల్ మీడియాలో గ్యాస్ లేదని వదంతులు సుస్థిస్తే కేసులు చేస్తామన్నారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెంది అవసరానికి మించి అడ్వాన్సు గా బుకింగ్ చేసుకోవద్దన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో గ్యాస్ కొరత ఉందని వదంతులు పుట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు కూడా గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండి ఎలాంటి లింక్ లు వచ్చిన ఓపెన్ చేయకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ సైబర్ క్రైమ్ కు గురి కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబురావు, పాల్గొన్నారు.

# డ్రైడే ఫ్రైడే విజయవంతం చేయండి : మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

పెబ్బేరు మార్చి 13 జనం సాక్షి
పెబ్బేరు పట్టణాన్ని వ్యాధి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 4 వార్డులో నిర్వహించిన 'డ్రై డే' కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు.



వార్డు పర్యటనలో భాగంగా చైర్మన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇళ్ల ముందు నిల్వ ఉన్న నీటి కుండీలను, పాత టైర్లను పరిశీలించి, వాటిలో ఉన్న నీటిని పారబోయించారు. కొన్ని చోట్ల డ్రైనేజీలు సరిగ్గా లేకపోవడంపై మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. చైర్మన్ మాట్లాడుతూ... ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. నీటి నిలువ వల్ల దోమలు ప్రబలి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వారంలో ఒక రోజును 'డ్రై డే'గా పాటించి, ఇంట్లోని కూలర్లు, పూల కుండీలు, ఇతర నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేసుకోవాలి" అని సూచించారు. ఖాళీ ప్లాట్లలో చెత్తాచెదారం వేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఆరిఫ్, కౌన్సిలర్ జమ్మలమ్మ, పెద్దరాముడు శివ కుమార్, కాలనీ వాసులు మహేష్, హరిశంకర్,నరేష్ రెడ్డి, మహమ్మద్,మహిళా సంఘం సభ్యులు శ్యామలమ్మ, విజయలక్ష్మి, అనూష పారిశుధ్య విభాగం అధికారులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిధులు విడుదలలో జాప్యం

## 108 అంబులెన్స్ సిబ్బంది కుటుంబాల పోషణలో తీవ్ర ఇబ్బందులు




నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి13(జనం సాక్షి):ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రజలప్రాణాలను కాపాడేందుకు పగలు--రాత్రి తేడా లేకుండా సేవలందిస్తున్న 108 అంబులెన్స్ సిబ్బంది నేటి వరకు తమ కుటుంబాల పోషణలో తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెల రావాల్సిన జీతాలు సకాలంలో అందక పోవడం వల్ల వారి జీవితం కష్టాల్లో మునిగిపోయింది. ఇప్పటికే అరకొరగా వచ్చే జీతాలు కూడా సమయానికి అందకపోవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న 108 సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు కాపాడే సేవ చేస్తున్న వారే తమ కుటుంబాలను పోషించలేని పరిస్థితికి చేరుకోవడం బాధాకరం,ప్రతినెల 10వ తేదీ లోపు జీతాలు అందకపోవడం వల్ల ఇంటి అద్దెలు చెల్లించడం, పిల్లల స్కూల్ ఫీజులు ఇవ్వడం, నెలవారీ ఈఎంఐలు తీర్చడం చాలా కష్టంగా మారింది. కొంతమంది సిబ్బంది అయితే రోజువారీ ఖర్చులకు కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ఎప్పుడూ ముందుండే 108 సిబ్బంది ఈరోజు తమ సమస్యలతో నిస్సహాయ స్థితిలో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రావాల్సిన బకాయిలను విడుదల చేసి, ప్రతి నెల నిధులను సకాలంలో విడుదల చేసి జీతాలు సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని 108 సిబ్బంది వేడుకుంటున్నారు.



## గ్రామాల అభివృద్ధికి రూ. 2 కోట్ల నిధులు

జహీరాబాద్,మార్చ్ 13(జనం సాక్షి)
జహీరాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మానానికి ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల ద్వారా రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తెలిపారు. మంజూరైన ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు రేపటి నుంచే ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు.రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ , ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల కేంద్రం నుండి హైదరాబాదుకు బస్సు రవాణా సౌకర్యం

### - డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్



వీపనగండ్ల, మార్చి 14 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల కేంద్రం నుండి హైదరాబాదుకు వనపర్తి డిపో నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తెలిపారు. మాట్లాడుతూ ఈ బస్సు వనపర్తిలో ఉదయం 7:45 ప్రారంభమైన బస్సు శ్రీరంగాపూర్, పుల్గర్ చర్ల,కల్వరాల వీపనగండ్లకు 8:45 నిమిషాలకు చేరుకుంటుందని అన్నారు. మండల కేంద్రం నుండి ఉదయం 9 గంటలకు బయలుదేరి కల్వరాల పుల్గర్ చర్ల, శ్రీరంగాపూర్ పెబ్బేర్ కొత్తకోట జడ్చర్ల ద్వారా హైదరాబాదుకు చేరుకుంటుందని తెలిపారు. మరల హైదరాబాదు నుండి మధ్యాహ్నం 1.40 నిమిషంలో బయలుదేరి వనపర్తిలో సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి శ్రీరంగాపూర్, పుల్గర్ చర్ల, కల్వరాల ద్వారా వీపన గండ్ల మండలానికి చేరుకుంటుందని తెలిపారు. మండల కేంద్రం నుండి మరల వనపర్తికి బయలుదేరుతుందని అన్నారు.మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ తెలి పారు. ప్రభుత్వ బస్సులలో ప్రయాణం సుఖంగా ఉంటుందని, ప్రయాణికుల భద్రతకి మొదటి ప్రాధాన్యతమిస్తున్నామని అన్నారు.

# అభ్యుదయ భావాలు పుణికిపుచ్చుకున్న మాతృమూర్తి మొల్లమాంబ

### మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి 13 జనం సాక్షి
మొల్లమాంబ తొలి తెలుగు కవయిత్రిగా, చరిత్రలో నిలిచారని, అభ్యుదయ భావాలు పుణికిపుచ్చుకున్న మాతృమూర్తి మొల్లమాంబ అని, మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి కొనియాడారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో, తెలుగు తొలి రచయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన రామాయణ కావ్యాన్ని, తెలుగులో రచించిన తొలి కవియిత్రి, కుమ్మర. ఆతుకూరి.మొల్లమాంభ అని కొనియాడారు. అకుంఠిత దీక్షతో,మొక్కవోని ఆత్మవిశ్వాసంతో మహిళాలోకానికి స్ఫూర్తిని నింపుతూ తెలుగులో రామాయణం రచించి ఆదర్శంగా నిలిచారని, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కుమ్మర జాతికి వెన్నెతెచిన వీరవనిత ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, సూర్యవంశం.గిరి,చిట్యాల.రాము, సత్యం,రామస్వామి, నరేందర్, ముని కుమార్, శివ,డేగ.మహేశ్వర్ రెడ్డి,జోహెబ్ హుస్సేన్,నాగన్న యాదవ్,శేఖర్,దొడ్ల.రాములు, మహమూద్,గోపాల్ నాయక్,గోవిందు నాయక్,హనుమంతు నాయక్,రమేష్, కర్నాకర్,తోట.శ్రీను,రాము ఉన్నారు.





## మార్షల్ ఆర్ట్స్‌లో ఉర్కొండ విద్యార్థులు ప్రతిభ

ఉర్కొండ మార్చి 13, (జనం సాక్షి) : ఊర్కొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేక మార్షల్ ఆర్ట్స్ లో ప్రత్యేక శిక్షణను సినియర్ కరాటే మాస్టర్ కిరణ్ నాయక్ ద్వార ఇప్పించడం జరుగుతుంది. ఈ శిక్షణ భాగంగా విద్యార్థులకు పంచెలు, బ్లాక్స్, ఎల్బోస్, కటాస్ మరియు జూడో వంటి విభాగం లో మెలికలు నేర్పించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయబృందం ,కరాటే మాస్టర్ కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో కౌన్సిలర్ మురళి సాగర్



వనపర్తి బ్యూరో మార్చి 13 జనం సాక్షి : పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు 19వ వార్డు కౌన్సిలర్ మురళి సాగర్ ఇఫ్తార్ విందును ఇచ్చారు. వనపర్తి పట్టణంలోని 19వ వార్డు లోని మసీదులో ముస్లిం సోదరుల ప్రార్థనల అనంతరం వారికి ఇఫ్తార్ విందును ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ టిఆర్ఎస్ నాయకులు గులాం ఖాదర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమయపాలన పాటించాలి



పెబ్బేరు మార్చి 13 జనం సాక్షి : పదవ తరగతి పరీక్షలకు హాజరయ్య విద్యార్థులు సమయపాలన పాటించాలని పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి.నరసింహా గౌడ్ తెలిపారు. శనివారం నుండి మొదలయ్యే పరీక్షలకు పెబ్బేరు మండల కేంద్రంలో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో 160, బాలికల ఉన్నత పాఠశాల 144, మాస్టర్ మైండ్ పాఠశాలలో 160, లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో 157 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9:30 నుండి 12 గంటల 30 నిమిషాలకు రిక్షా సమయం ఉంటుందని అన్నారు. పరీక్షల హాజరై విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయ అందించిన బృంగి ఆనంద్ కుమార్

కల్వకుర్తిరూరల్,మార్చి 13,(జనంసాక్షి):కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన పులి అలివేలు అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది.విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ గోరటి శ్రీను,చిన్న రామ్ రెడ్డి,దున్న సురేష్,నిరంజన్, నవీన్,శివ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి శ్రమ యోగి మందన్ యోజనపై అవగాహన

కల్వకుర్తిరూరల్,మార్చి 13,(జనంసాక్షి):- అసంఘటిత రంగంలో పనిచేసే వారికి సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ యోజన పథకాన్ని కేంద్ర అందుబాటులోకి తెచ్చింది అని కల్వకుర్తి కార్మిక శాఖ సహాయ కార్మిక అధికారి శ్రీ బి మహేందర్ రావు తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి లో భవన కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలపై సహాయ కార్మిక అధికారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రమ యోగి మందన్ యోజన ద్వారా భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు,హమాలీలు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తుల వారు ప్రమాదాల బారిన పడినప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండా ఉండటానికి ఈ భీమా పథకాలు రక్షణ కవచంలా పనిచేస్తాయన్నారు. 18 నుంచి 40 ఏళ్ల వారు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఈ పథకంలో నమోదు చేసుకోవాల న్నారు. 50:50 నిష్పత్తిలో చందాదారుడు ఎంత జమచేస్తే అంతే సమానంగా కేంద్ర ప్రభుత్వం జమచేస్తుంది అని, ప్రతి చందాదారుడు ఈ పథకం కింద 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.3000 పెన్షన్ పొందుతారని తెలిపారు. 60 ఏళ్ల కంటే ముందే మరణిస్తే వారి భార్య లేదా భర్త ఈ పథకాన్ని కొనసాగించవచ్చని పేర్కొ న్నారు.ఈ



శ్రమ్ కార్డు ఖచ్చితంగా ఉండాలన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ఎస్ఐసీ లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా ఆన్లైన్ లో అప్లై చేసు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి, కార్మికులు, హమాలీలు,మార్కెట్ చాట కూలీలు పాల్గొన్నారు.

# కట్టెల పొయ్యి వంటతో నిరసన




వనపర్తి బ్యూరో మార్చి 13 జనం సాక్షి దేశంలో గ్యాస్ ధర పెంచటాన్ని నిరసిస్తూ వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్ కు దండ వేసి, కట్టెల పొయ్యి పై వంట చేసి వినూత్న నిరసన తెలిపారు. మోడీ పాలనకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

అమెరికా ఇజ్రాయిల్-ఇరాన్ మధ్య యుద్ధం పేరుతో వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ. 60, వాణిజ్య సిలిండర్ ధరను రూ. 115 కు పెంచటం బిజెపి నరేంద్ర మోడీ పాలనా వైఫల్యానికి నిదర్శనమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ విమర్శించారు. ఈ సందర్భంగా ధరల పెరుగుదలపై రికార్డు చేసి వినిపించిన పాటలు ప్రజలను ఆకర్షించాయి. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు, మాజీ కార్యదర్శి కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు మాట్లాడగా, తెల్ల రాళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి, చిన్న కురుమన్న, ఎర్రకురుమన్న, పృథ్వి నాదం, రమణ, వంశీ, వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ, ఖాసీం బీ, ఖాజా, అలివేల, మైనూస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్య్రం కోసం ఉరికొయ్యను ముద్దాడిన వీరులు

మల్దకల్ మార్చి 13(జనంసాక్షి)నిజమైన దేశభక్తులు షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా శు క్రవారంమల్దకల్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో పోస్టర్ సువిడుదల చేశారు. పిడిఎస్ యుజిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత స్వతంత్ర సమర చరిత్రలో వలసవాద విముక్తి ఎన్నో గొప్ప పోరాటాలు జరిగాయి పోరాటాలలో యువకులు విప్లవాత్మకమైన ఆలోచనలకు ప్రతీకగా నిలిచారు.వారిలో షహీద్ భగత్ సింగ్,రాజుగురు,సుఖ్ దేవ్,వంటి విప్లవ వీరులు బ్రిటిసు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడ దుతూ తమవేడి నెత్తురు చుక్కలను ధారబోసి తమ విలువైన ప్రాణాలు కోల్పోయారు.దేశంలో జరుగుతున్నటువంటి ఆధిపత్యం కోసం యుధోన్మాదాన్ని సృష్టిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకంగా పోరాడాలి నూతన జాతీయ విద్యా విధానం 2020ని వెనక్కి తీసుకోవాలనీ ఆయన అన్నారు.చదువుకున్న 25 కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యునాయకులురాజుకుమార్,రాజశేఖర్, కుమార్,రవి,కళ్యాణ్,పృధ్వి పాల్గొన్నారు.




## పానుగల్ ఎస్సైగా కురుమయ్య బాధ్యతలు

### మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన నూతన ఎస్సై

వనపర్తి బ్యూరో మార్చి 13 జనం సాక్షి పోలీసుశాఖలో క్రమశిక్షణ, ప్రజా భద్రత, చట్టపరమైన నిబద్ధతలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, నూతన ఎస్సైకి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. వనపర్తి జిల్లాలోని పానుగల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరించిన సి. కురుమయ్య శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలి అని సూచించారు. ప్రజలు పోలీసులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఎస్సైకి సూచించారు. నూతన ఎస్సై సి. కురుమయ్య గతంలో మహబూబ్ నగర్ సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వహించి, బదిలీపై పానుగల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటివరకు పానుగల్ ఎస్సైగా పనిచేసిన శ్రీనివాసులు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ పానుగల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత కీలకం అని తెలిపారు. చట్ట పరిరక్షణలో ప్రజలతో కలిసి ముందుకు సాగుతూ సమర్థవంతమైన పోలీసింగ్ అందిస్తానని పేర్కొన్నారు.



# జడ్చర్ల నరసింహ యాదవ్ కుటుంబాన్ని టీపీసీసీ ఓబీసీ కన్వీనర్ పరామర్శ



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 13 (జనం సాక్షి );జడ్చర్లకు చెందిన నరసింహ యాదవ్ భారత యువజన కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్తగా పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 20, 2026న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ( ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ) వేదికగా ఆయన సహా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. నిరసనలో వారు చొక్కాలు (షర్ట్స్) విప్పి టీ-షర్టులపై మోడీ, ట్రంప్ ఫోటోలు, వంటి స్లోగన్లతో ప్రదర్శన చేశారు. ఈ చర్యను భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై "రాజీ" అని విమర్శించారు. ఈ నిరసన కారణంగా ఢిల్లీ పోలీసులు వెంటనే స్పందించి, నరసింహ యాదవ్ (తెలంగాణ నుంచి), కృష్ణ హరి (బిహార్ నేషనల్ సెక్రటరీ), కుందన్ యాదవ్ (బిహార్ స్టేట్ సెక్రటరీ), అజయ్ కుమార్ (యూపీ స్టేట్ ప్రెసిడెంట్) సహా నలుగురిని అరెస్టు చేశారు. తర్వాత పటియాలా హౌస్ కోర్టు వారిని 5 రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. కేసులో రియాటింగ్, కాన్స్పిరసీ వంటి సెక్షన్లు రిజిస్టర్ చేశారు. ఈ ఘటనపై జాతీయ యువజన కాంగ్రెస్ నాయకత్వం (ఉదయ్ భాను చిబ్ సహా) పాల్గొన్నది, తర్వాత ఆయన్ని కూడా అరెస్టు చేశారు. నిరసన రాజకీయంగా సంచలనం రేపింది, ప్రధాని మోడీ సహా ఇతరుల నుంచి విమర్శలు వచ్చాయి. మీరు పేర్కొన్నట్లు, జాతీయ యువజన కాంగ్రెస్ తరపున నరసింహ యాదవ్ కుటుంబాన్ని టీపీసీసీ ఓబీసీ కన్వీనర్ కేతురి వెంకటేష్, జిల్లా యాదవ యువజన సంఘం అధ్యక్షుడు నాచ శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు పరామర్శించారని తెలుస్తోంది. ఇది సానుభూతి, మద్దతు చూపేందుకు జరిగినది

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

గద్వాల నడిగడ్డ,మార్చి 13 (జనం సాక్షి);
ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు ఉండకుండా ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలన్నారు.అన్ని బూత్ లెవల్ అధికారులకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.అదేవిధంగా మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న ఫార్మ్, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.
గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఐఆర్



ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తున్నామని, ఇదే విధంగా కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు.డీఎస్ఈ పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు,బీఎల్ఓలు అంకితభావంతో పనిచేయాలని, సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు, తహసిల్దార్ హరికృష్ణ,సి సెక్షన్ సూపరిడెంట్ మంజుల,ఎన్నికల విభాగం అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధుల నుంచి సిసి రోడ్లకు మంజూరు చేసిన డీకే అరుణమ్మ



అమరచింత ఆత్మకూరు జనం సాక్షి మార్చి 13 మండలాలకు ఎం జి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా సీసీ రోడ్లు వేయడానికి ఆయా గ్రామాల్లో అడిగిన వెంటనే 50 లక్షల రూపాయలను మంజూరు చేసిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు.ఇట్టి పనులను వీలైనంత త్వరలో పూర్తి చేయాలని,పూర్తయిన సీసీ రోడ్లకు వెంటనే నిధులు విడుదల చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చిన ఎంపీ డీకే అరుణమ్మ సర్పంచ్ కు ఎన్నికలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న విధంగా మిగత మండలాలకు కూడా వీలైనంత తొందరలో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేస్తారని ఆమె తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



జడ్చర్ల, మార్చి 13 (జనంసాక్షి): ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన జడ్చర్ల మున్సిపాలిటీ నాగసాల 5వ వార్డుకు చెందిన భీమేష్ కుటుంబాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. భీమేష్ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ, తక్షణ సహాయం కింద రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ సంఘం సభ్యులు

కల్వకుర్తిరూరల్,మార్చ్ 13,(జనంసాక్షి):- కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ని,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ ని,కౌన్సిలర్ ఎజాస్ ని టి ఆర్ టి యు టి ఎస్ సంఘం పక్షాన సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్ రెడ్డి,డివిజన్ పరిధిలోని రాష్ట్ర,జిల్లా ,మండల బాధ్యులు శ్రవణ్ కుమార్,కమలాకర్ రావు భాస్కర్,రామకృష్ణ, తిరుపతయ్య,కిషన్ రెడ్డి జంగయ్య, సాయిని శ్రీనివాస్, కాకం మల్లేష్ మరియు కల్వకుర్తి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కృష్ణారెడ్డి,రియాజ్ వెల్దండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేందర్ రెడ్డి, స్వామి, చరకొండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగు నాయక్, సుధాకర్ వంగూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు క్యామ మల్లయ్య,ఉదయ్ కుమార్, పి ఆర్ టి యు టి ఎస్ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

వెల్దండ మార్చి 13 ( జనంసాక్షి ) : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని అక్షర కాన్సెప్ట్ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కటి విద్యను బోధించి ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యను బోధిస్తారో ఆ విధంగా బోధించి విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని విద్యార్థులు తెలియజేశారు. సమాజాన్ని సక్రమమైన దారిలో ఉండాలంటే దానికి కారణం ఉపాధ్యాయులే ఒక టీచర్ ని, డాక్టర్, ఇంజనీయార్లను తయారు చేయాలంటే అది ఒక ఉపాధ్యాయుని వల్లే అవుతుందని సందర్భంగా తెలియజేశారు. స్వపరిపాలన దినోత్సవం భాగంగా కలెక్టర్ గా జ్ఞానేశ్వర్, డీఈవో అద్రిత్ గౌడ్, ఎంఈఓ పింకీ, ప్రిన్సిపాల్ వైష్ణవిగా నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవం భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా మోక్షిత, దీక్షిత వరుణ్ తేజ్ లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# బాధ్యత కుటుంబానికి ఆర్థిక సాయం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ మార్చి 13 (;జనంసాక్షి ) : వెల్దండ మండలం తుంకిబండ తండా గ్రామానికి చెందిన వడ్త్యావత్ లాలు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన విషాద ఘటనతో ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. పిల్లల పై చదువుల విషయంలో తాను సహకారం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ మెంబర్ శారద, నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంజి నాయక్, ఇస్లావత్ బాలునాయక్, రమేష్, రాజు, తుకారం, ప్రవీణ్, వెంకటేష్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

– సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి

సదాశివపేట మార్చి 13(జనం సాక్షి).
అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో ఇల్లు పూర్తి చేసుకొని ప్రభుత్వము అందిస్తున్న రూ 5 లక్షల ఆర్థిక సహాయాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి గ్రామ సర్పంచ్ ఇందూరి భరతమ్మ బాబు,రేజింతల్ సర్పంచ్ ఆశిరెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

– సీఐ వెంకటేష్

సదాశివపేట మార్చి 13(జనం సాక్షి) : మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఓ వ్యక్తికి న్యాయస్థానం మూడు రోజుల జైలు శిక్ష విధించినట్టు సిఐ వెంకటేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వెహికల్ చెకింగ్ నిర్వహిస్తుండగా సదాశివపేట పట్టణానికి చెందిన వడిత్య సుభాష్ మద్యం సేవించి నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడికి బ్రీత్



అనలైజర్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించినట్లు తేలడంతో కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు. కేసును విచారించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ షకీల్ అహమద్ నిందితుడికి జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## అసత్య ప్రచారాలు చేసే చర్యలు : ఎస్ఐ

నిజాంపేట: మార్చ్ 13 (జనం సాక్షి) : వంట గ్యాస్ విషయం లో అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేష్ అన్నారు. నిజాంపేట లో మాట్లాడుతూ సోషల్ మీడియాలో.. గ్యాస్ పై వస్తున్న అపోహలు నమ్మవద్దని, కాల పరిమితి దాటకుండా చేసే గ్యాస్ బుకింగ్ ని అందరికీ సమాన సరఫరా నిమిత్తం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలు ఆందోళ న చెందవద్దన్నారు. గ్యాస్ గూర్చి సోషల్ మీడియా, వాట్సాప్ లలో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మవద్దన్నారు. అలాగే ఎవరైనా అసత్య ప్రచారాలు చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని సిద్ధం

వెల్దుర్తి మార్చి 13 జనం సాక్షి
పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని సిద్ధం చేసినట్లు ఎంఈఓ బుచ్చియా నాయక్ తెలిపారు మండలంలో 2 ఎగ్జామినేషన్ సెంటర్లు ఉండగా కుకునూరు వెల్దుర్తి లో కలిపి మొత్తం 405 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు వారు తెలిపారు ఎగ్జామ్ కు విద్యార్థులంతా 30 నిమిషాల ముందే వచ్చి వారి హాల్ టికెట్లలోని నెంబర్లను చూసుకోవాలని ఆయన తెలిపారు మాస్ కాఫీ జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ ఉన్నట్లు పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరిగింది ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులంతా పరీక్షలు రాయాలని వారి తెలిపారు



# ప్రాచీన వరి విత్తనాలు పండిస్తే ఆరోగ్యం, ఆదాయం

– చేర్యాల ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి




చేర్యాల (జనంసాక్షి) మార్చి 13 : ప్రాచీన వరి విత్తనాలు పండిస్తే రైతులకు ఆరోగ్యం, ఆదాయం పెరుగుతుందని చేర్యాల ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి పలు అంశాలపై మాట్లాడారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మ కమిటీ, వాటర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లాకు చెందిన 40 మంది రైతులకు సేంద్రియ వ్యవసాయం ప్రాచీన వరి విత్తనాలు,పశుపోషణ పై అవగాహన సదస్సు తోపాటు ప్రాచీన విత్తనాల ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబం కోసం ప్రాచీన వరి విత్తనాలతో సేంద్రియ వ్యవసాయం చేయాలని విత్తనాలు కావలసిన వారికి ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ ఎన్ జీ ఓ వర్ధన్ పటేల్, అనిల్,ఆత్మ కమిటీ డైరెక్టర్ గురువారెడ్డి, ఏఈఓ రవళి, రైతులు పాల్గొన్నారు.

## స్వంత ఖర్చులతో పరీక్షా సామాగ్రి అందజేత

నంగునూరు,మార్చి 13(జనం సాక్షి) : కాయకష్టం చేసి సంపాదించిన దాంట్లో కొంత పేద విద్యార్థుల కోసం ఖర్చు చేసి ఓ యువకుడు తన ఉదారతను చాటుకున్నాడు. టాటా ఏస్ వాహనాన్ని నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ముద్రబోయిన మహేశ్ తన కష్టార్జితంలో కొంత ఖర్చు చేసి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించారు. నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మహేశ్ సిద్ధిపేటలో టాటా ఏస్ వాహనాన్ని నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న 24 మంది విద్యార్థులకు శుక్రవారం పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు. ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, దుద్దెడ పరశు రాములు, దీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, ముస్లి రాజయ్య, తడకంటి రాజు, రాంపూర్ మాజీ సర్పంచి అనగోని పరశు రాములు గౌడ్, రాంపూర్ ఉప సర్పంచి బొడిగె తిరుపతి గౌడ్, గోవిందారం స్వామి, శివరాత్రి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. దాత ముద్రబోయిన మహేశ్ మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.1,000ల నగదు బహుమతి ఇస్తానని చెప్పారు. ఈ సందర్భంగా రాంపూర్ ఉప సర్పంచి బొడిగె తిరుపతి మాట్లాడాదరు. 550పైన మార్కులను సాధించే విద్యార్థులకు వారి మార్కులకు మార్కులు సమ సంఖ్యలో నగదు బహుమతిని అందిస్తానని తెలిపారు.






## సివిల్ సప్లై అధికారుల మెరుపు దాడిలు

**46 సిలిండర్లు పట్టివేత : విజిలెన్స్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ డిఎస్పి**

నర్సాపూర్, మార్చి 13 (జనం సాక్షి)
సివిల్ సప్లై స్పెషల్ టాస్కో ఫోర్స్ ప్రత్యేక అధికారులు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని హోటల్లు రెస్టారెంట్లు టీ స్టాల్స్ ఇతర వాణిజ్య దుకాణాలపై ప్రత్యేక దాడులు చేసి వివిధ కంపెనీలకు చెందిన 46 సిలిండర్లను పట్టుకున్నట్లు సివిల్ సప్లై స్పెషల్ టాస్కో ఫోర్స్ ఉమ్మడి మెదక్ జిల్లా మహబూబ్ నగర్ జిల్లా డిఎస్పి వెంకటేశం తెలిపారు. నర్సాపూర్ పట్టణంలోని పలు హోట్లతో పాటు రెస్టారెంట్లు టీ స్టాళ్లు ఇతర వాణిజ్య సముదాయాలలో 29 వాటిల్లో దాడులు చేయగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో వాటిని స్వాధీనం చేసుకుని స్థానిక హెచ్.పీ గ్యాస్ గోదాంకు తరలించినట్లు తెలిపారు ఇందులో 38 హెచ్.పీ గ్యాస్ సిలిండర్లు 6 భారత్ గ్యాస్ సిలిండర్లు 2 ఇండియన్ గ్యాస్ సిలిండర్లు పట్టుకున్నట్లు తెలిపారు విటిని వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు గ్యాస్ కొరత ఉండడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు దాడులు చేసినట్లు చెప్పారు దాడులు ఇక నుంచి నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు

## ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన తూర్పు భరత్ సాయి రెడ్డి

సంగారెడ్డి టౌన్ మార్చి 13 ( జనం సాక్షి)
సంగారెడ్డి పట్టణంలో ఈనెల 15న జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు శుక్రవారం పరిశీలించిన తూర్పు భరత్ సాయి రెడ్డి సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్ లో ఇఫ్తార్ విందు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 15న ముస్లిం సోదరులకు ఘనం గా ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ మైదానం వేదికగా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరుగు తున్నాయి. జగ్గారెడ్డి కుమారుడు తూర్పు భరత్ సాయిరెడ్డి మిలాద్ మైదానం వద్దకు వచ్చారు. ఇఫ్తార్ విందుకోసం జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హాఫీజ్ తో కలిసి ఇఫ్తార్ విందుకోసం కొనసాగుతున్న పనులను చూశారు. ఎజగ్గారెడ్డి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నారు. ఈసారి



కూడా భారీ స్థాయిలో ఇఫ్తార్ విందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే దాదాపుగా పనులు పూర్తికావొచ్చాయి. ఈ పనులన్నింటినీ భరత్ సాయి రెడ్డి దగ్గర ఉండి పరిశీలించారు. ముస్లిం మైనారిటీ నేతలు బబ్బు, తాహేర్, ఆరిఫ్, మొయిజ్, నవాజ్, ఫయాజ్, ఆమీన్, ఫైజ్, నదీమ్, బాబా, అన్వర్, కౌసర్, షఫీ, యాదుల్ల, యావర్, అఫ్సర్, నాయకులు మహేష్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

నార్సింగి, మార్చ్ 13 జనం సాక్షి
నార్సింగి మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి కుమ్మరి మొల్లమాంబ 584వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు . ఈ సందర్భంగా కుమ్మరి సంఘం అధ్యక్షులు కుమ్మరి నర్సింలు, సభ్యులు బాబు, లక్ష్మణ్ లు మాట్లాడుతూ మొల్లమాంబ కుమ్మరి సంఘం లో పుట్టడం మా అదృష్టంగా భావిస్తున్నామని వారన్నారు, సంస్కృతంలో ఉన్న రామాయణంను ఆరు కాండములలో సుమారు 870 పీఠికతో కలిపి రచించిన మొల్లమాంబ తెలుగింటి ఆడపడుచు గొప్ప మహిళగా ఆమె గొప్పతనాన్ని కొనియాడారు, తెలంగాణ ప్రభుత్వం శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ శాలివాహనులకు ప్రభుత్వం ప్రోత్సాహాలు అందించి ముళ్ళమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు కుమ్మరి నర్సింలు, మల్లేశం, ఉపాధ్యక్షులు కుమ్మరి రవీందర్, సిద్ధిరములు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి శ్రీనివాస్, నాయకులు కుమ్మరి బాబు, నారాయణ, సిద్ధిరములు, బాల్ రాజు, నవీన్, రాజు, తిరుపతి, సత్తయ్య, రమేష్, మల్లేశం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందాలంటే.. సర్పంచ్ ఒక్కరే ఉంటే సరిపోతుందా..

## గెలుపొందిన వార్డు మెంబర్లకు ఎలాంటి సమాచారం లేకుండానే గ్రామాలలో తీర్మానం

మహమ్మదాబాద్,మార్చి13 జనంసాక్షి : మహమ్మదాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామానికి సర్పంచిగా పెద్ద పాత్ర పోషిస్తున్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే పార్టీలకు అతీతంగా కలిసి కట్టుగా నాయకులు పరిపాలిస్తే అప్పుడే గ్రామానికి అభివృద్ధి చెందుతుంది.

స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్,లు వార్డు సభ్యులు మొదటి ప్రమాణం స్వీకారం బాగానే జరిగింది. ప్రమాణస్వీకారం తర్వాత వివిధ పార్టీ నుంచి గెలుపొందిన, సర్పంచ్‌లకు వాడి సభ్యులకు మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ఉన్నత అధి కారులు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశిక్షణలో పార్టీలతో సంబంధం లేకుండా గెలిచిన సర్పంచులు వార్డు మెంబర్లతో తప్పకుండా తీర్మానం ఉండాలని ఉన్నత అధికారులు సూచనలు ఇచ్చారు. ఆయా గ్రామాలలో గెలుపొందిన వార్డు మెంబర్లకు ఎలాంటి సమాచారం లేకుండా పలు తీర్మానం అభివృద్ధి పనులను చేపడుతున్నారు.గెలుపొందిన వార్డు మెంబర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో,ప్రజలు మమ్మల్ని చూసి ఓట్లు వేశారు.

**- సమాచారం తెలిపే బాధ్యత పంచాయతీ కార్యదర్శి**

గ్రామంలో ఏ అభివృద్ధి పనులు జరిగిన ఎలాంటి తీర్మానం అయిన అవసరం ఉన్నప్పటికీ ప్రజలకు వార్డు సభ్యులకు తెలియజేయవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శిలదే అభివృద్ధి పనులపై గెలుపొందిన, వార్డుమెంబర్లు తీర్మానం తప్పని సరిగా ఉండాలని, శిక్షణ కార్యక్రమంలో సర్పంచులకు వార్డు సభ్యులకు సూచ౯నలు ఇవ్వడం జరిగింది.

వార్డుమెంబర్లకు సమాచారం తెలుపని సర్పంచ్, కార్యదర్శులపై, చర్యలు ఉంటాయి.

**-మహమ్మదాబాద్,ఎంపీడీవో, నరేందర్ రెడ్డి.**

# గ్యాస్ సరఫరా విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలి

**- జిల్లా గ్యాస్ ఏజెన్సీలతో అదనపు కలెక్టర్**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 13 (జనం సాక్షి):
జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు-అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శుక్రవారం అయన అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు, పౌరసరఫరాల అధికారులతో ఎల్పిజి గ్యాస్ సరఫరాపై సమావేశం నిర్వహించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరా లో ఏలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సరిపోయినంతగా ఉందని అదనపు కలెక్టర్ మరోసారి చెప్పారు. గ్యాస్ బుకింగ్ కు సంబంధించి సర్వర్ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే సర్వర్ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరైనా ఏజెన్సీ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ సంబంధిత గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ

**మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ..**

**భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు**

**ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం నిలిచిపోవాలని అల్లాను ప్రార్థించండి..**

**ముస్లింల సంక్షేమానికి సంపూర్ణ సహకారం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు**

**భారీ సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు**






పటాన్చెరు మార్చి13(జనంసాక్షి)
గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ రాష్ట్రమని.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేసిన మహోన్నత నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ అన్నారు. గత 27 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని ప్రశంసించారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మహమ్మద్ అలీతో పాటు, శాసనమండలి మాజీ ప్రోటైం చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహమూద్ అలీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్రంలోని ముస్లింల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి మరువలేనిదని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ.. గొప్ప సెక్యులర్ వాదిగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిలిచిపోతున్నారని అభినందించారు. సొంత నిధులతో ఆశిర్ఖానాలు, మసీదులు, దర్గాలు నిర్మించడం అభినందనీయమన్నారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ముగిసిపోయేలా అల్లాను ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో పుష్కలంగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని కోరారు. నియోజకవర్గంలో కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు..అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

- పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి
- చేర్యాల మండల విద్యాశాఖ బైర నరేందర్



చేర్యాల (జనంసాక్షి) మార్చి 13 : నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలతో పాటు ఏర్పట్లు పూర్తి చేసినట్లు చేర్యాల మండల విద్యాశాఖ అధికారి బైర నరేందర్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేర్యాల మండల వ్యాప్తంగా 810 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, చేర్యాల మండల కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ జెడ్పిహెచ్ఎస్, చేర్యాల గురుకుల పాఠశాల, ముస్త్యాల మోడల్ స్కూల్, ప్రజెంటేషన్ పాఠశాలలు పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షల సమయం ఉంటుందని తెలిపారు. నేటి నుంచి ప్రారంభమై ఏప్రిల్ 16 కొనసాగనున్నట్లు తెలిపారు. 42 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. చేర్యాల ఎస్.ఐ సహకారంతో ఒక్కో పరీక్ష కేంద్రానికి ఇద్దరు కానిస్టేబుళ్లను కేటాయించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు. విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు శు భాకాంక్షలు తెలిపారు.

# మోదీ పాలనలో తెలంగాణ రహదారులకు మహర్దశ

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ**

నారాయణపేట మార్చి 13(జనం సాక్షి):ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో తెలంగాణ వ్యాప్తంగా రహదారులకు మహర్దశ వచ్చిందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2014 నుంచి ఇప్పటివరకు తెలంగాణలో 5,000కి.మీ. జాతీయ రహదారులు నిర్మాణం జరిగిందన్నారు.భారత్ మాల ప్రాజెక్టు కింద,38,297 కోట్ల వ్యయంతో 1,719 కి.మీ. జాతీయ రహదారుల అభివృద్ధి జరిగిందన్నారు.తాజాగా 3,175.08 కోట్లతో జాతీయ హైవే167 గుడెబల్లూర్ మహబూబ్‌నగర్ మార్గం 4 లేన్లకు విస్తరణకు ఆమోదం తెలిపిందన్నారు.ప్రధాన మంత్రి సడక్ యోజన ద్వారా12,000 కి.మీ. పైగా గ్రామీణ రహదారుల నిర్మాణం.మోదీ పాలనలో తెలంగాణ రహదారుల ప్రగతి జరగడం ప్రతిష్టాత్మకమని అన్నారు.

## మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏసీబీ తనిఖీలు





మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 13 (జనం సాక్షి):
డిజిపి కి అందిన నమ్మదగిన సమాచారంతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి పరిపాలన విభాగంలో మెడికల్ బిల్లులకు సంబంధించిన సెక్షన్ లో వివిధ రకాల ఫైళ్లను పరిశీలించి ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుండి తనిఖీలు చేశారు.. మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లుల విషయంలో సూపర్డెంట్ లతీప్ ఉద్దీన్ ముజాయుద్ధిన్ఇన్ వర్డ్ రిజిస్టర్ ని మెయింటైన్ చేస్తున్నప్పటికీ మూమెంట్ రిజిస్టర్, ఔట్ వర్డ్ రిజిస్టర్ ను సక్రమంగా నిర్వహించడం లేదని తెలిపారు. మెడికల్ రియంబర్స్మెంట్ బిల్స్ సమయానికి పంపడం లేదని, రుణమో, ఫలమో అందితే తప్ప ఆ బిల్లు పాస్ చేయడం లేదనే విషయం తనిఖీలో తేలింది అన్నారు. తన సెక్షన్లో 282 బిల్లులు ఉండగా 116 బిల్లులు కన్సిడర్ డిపార్ట్మెంట్ కు పంపకుండా మెడికల్ బిల్ సూపర్డెంట్ పెండింగ్లో ఉంచుకున్నారని పేర్కొన్నాడు. మెడికల్ బిల్లుల రియంబర్స్మెంట్ బిల్లుల విషయంలో రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా లేదని దీనిపై తుది నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు సమర్పిస్తానని ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, కమిటీ సభ్యులు ఐ.ఎం.ఏ డిస్టిక్ ప్రెసిడెంట్ డాక్టర్ చెన్నయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి నాయక్, అధికారులు పాల్గొన్నారు.కొల్లాపూర్ పట్టణంలో ఉన్న సాయికృప ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల ఒక బాలికకు అక్రమంగా అబార్షన్ నిర్వహించారనే ఆరోపణలపై కమిటీ చర్చించింది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆసుపత్రిని సందర్శించి సమర్పించిన నివేదికలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కమిటీ నిర్ణయం మేరకు సాయికృప ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో ఎక్కడైనా ప్రైవేట్ ఆస్పత్రుల్లో స్కానింగ్ సెంటర్ల ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 38 స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, ప్రైవేట్ ఆస్పత్రులపై తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్‌లో పొందుపరిచిన నిబంధన మేరకు ఆసుపత్రులు కొనసాగుతున్నాయా లేదా అన్న అంశంపై వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ జరపాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డిప్యూటీ డిమో రాజగోపాల్ చారి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్ప పువ్వు సారాపై అసెంబ్లీలో చర్చిస్తాం

కూడా పెద్ద ఎత్తున ఆదాయం వస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇటీవల చేసిన వాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనానికి దారి తీసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం జడ్చర్లలో నూతన పురపాలక సంఘం భవన ప్రారంభానికి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావును అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఇప్ప పువ్వు సారాపై చేసిన వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా మంత్రి సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇప్ప పువ్వు సారాపై చేసిన పరిశోధనకు సంబంధించిన పత్రాన్ని తనకు ఇచ్చారని దానిని నిపుణులకు ఇచ్చి విశ్లేషణ చేయిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఈ విషయంగా వెలిబుచ్చిన అభిప్రాయాలపై లోతుగా అధ్యయనం చేస్తామని, సాంప్రదాయ మద్యం తయారీ పై ప్రపంచంలో ఏం జరుతోందో చెప్పారని, ఇప్ప పువ్వు సారా అధికారింగా విక్రయిస్తున్న రాష్ట్రాలు, ఇప్ప పువ్వు సారా ను కంట్రీ లిక్కర్ గా కాకుండా ఇండియన్ మేడ్ లిక్కర్ గా అనుమతించిన గోవా రాష్ట్రం గురించి కూడా తెలిపారని మంత్రి వివరించారు. అసెంబ్లీలో ఇప్ప పువ్వు సారా పై సమగ్రంగా చర్చిస్తామని, అందరి అభిప్రాయాలు పరిగణ లోకి తీసుకొని ఒక నిర్ణయానికి వస్తామని చెప్పారు. ఇప్ప పువ్వు సారా పై తాను ఇంత కంటే ఎక్కువ మాట్లాడడం భావ్యం కాదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

**నూతన మున్సిపల్ భవనం ప్రారంభోత్సవం**

రూ.4.33 కోట్లతో మున్సిపల్ కార్యాలయ నిర్మాణం జడ్చర్ల మున్సిపాలిటీలో రూ.4.33 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ భవనాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లా డుతూ జడ్చర్ల పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడానికి ఆధునిక సౌకర్యాలతో ఈ నూతన మున్సిపాలిటీ భవనాన్ని నిర్మించామని, ఈ భవనం ద్వారా ప్రజలకు పరిపాలనా సేవలు మరింత వేగంగా మరియు సౌకర్యవంతంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు, సిబ్బందికి నూతన వస్త్రాలను మంత్రి చేతుల మీదుగా ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ సారిక, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే మాతృమూర్తికి ఘన నివాళి



మంగమ్మ కు నివాళులర్పించిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్

వెల్దండ మార్చి 13 (జనంసాక్షి) : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్కా మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన నివాసం కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు. అనంతరం మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జ్యోతి, వెల్జాల్ సర్పంచ్ వెంకటేష్, నాయకులు బుచ్చిబాబు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కున్సీలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



కృష్ణ, మార్చి 13 (జనం సాక్షి): కృష్ణా మండలంలోని కున్సీ ఎంపిపి ఎస్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికా రులుగా ముస్తాబై ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు తరాలకుఆధారమని కావున విద్యార్థులలో దాగివున్న ప్రతిభా పాటలను నాయకత్వ లక్షణాలను సమయస్ఫూర్తిని వెలుగు తీయడం కోసము పాఠశాలలో రకరకాల విద్యా కార్యక్ర మాలను నిర్వహించారు. విద్యార్థులు ఈరోజు స్వపరిపాలన దినోత్సవంలో అద్భుతంగా రాణించి, వారు అనుభూతిని పొందడం శుభ సూచకమని అన్నారు. ఈనాటి సుపరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్గా చైత్ర , జిల్లా విద్యాధికారిగా ,భరత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా, మౌనిక, తదితరులు పాత్రలను అనుసరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు నర్సింహులు, శివరాజ్, అనితా, అశోక్, అమృత, మాధవి, నర్సింహులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ ఏజెన్సీని ఆర్డీవో తనిఖీ

మెదక్, మార్చి 13 (జనం సాక్షి): మెదక్ లోని భారత్ గ్యాస్ ఏజెన్సీ నీ ,పలు హోటళ్లలో మెదక్ ఆర్డీవో రమాదేవి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ.. ఎలాంటి గ్యాస్ కొరతను సృష్టించవద్దన్నారు. గ్యాస్ కొరతగా సృష్టిస్తే చర్యలు తీసుకుంటామనంటూ హెచ్చరించారు.



## సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు కొరకు ఎమ్మెల్యేకు వినతి

జడ్చర్ల, మార్చి 13 (జనంసాక్షి): కావేరమ్మపేటలోని మున్సిపల్ కార్యాలయ భవనంలో జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శు క్రవారం కావేరమ్మపేట యువకులు, నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కావేరమ్మపేట మున్సిపల్ కార్యాలయ భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చిన తర్వాత, ఆ భవనం ఖాళీగా ఉంటుందని, ఈ నేపథ్యంలో ప్రస్తుతం బాదేపల్లి గంజ్ ఏరియాలో అద్దె భవనంలో కొనసాగుతున్న జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఈ ప్రభుత్వ భవనంలోకి మార్చాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ భవనం 44వ జాతీయ రహదారికి అత్యంత సమీపంలో ఉండటమే కాకుండా, వాహనాల నిలుపుదలకు విశాలమైన పార్కింగ్ స్థలం అందుబాటులో ఉందని వివరించారు. గోనెల అంజి, బుక్క నవీన్, పిట్టల నరేష్, చింతకుంట లక్ష్మణ్, చటమోని రమేష్, ఆసిఫ్, రమేష్, చంటి, శివ, మహేష్ గౌడ్, రాజేష్, చంద్రకుమార్, మున్ను పాల్గొన్నారు.



# ఎల్‌పిజి సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు ఎల్.పి.జి సరఫరాలో లోటు రానివ్వం

సాగు, తాగునీటి సమస్య లేదు

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 13 (జనంసాక్షి) : జిల్లాలోని గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేరకు సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం ఎల్.పి.జి సరఫరా, వ్యవసాయ పంటలకు సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ కు సంబంధించి రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాలో 250277 ఎల్పిజి కనెక్షన్లు ఉన్నాయని, గృహావసరాలకు వినియోగించే ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, గృహావసరాలకు, విద్యాలయాలకు, వైద్య ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. ఎల్.పి.జి. 15 రోజులకు బదులు 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే విధంగా అవకాశం కల్పిం చడం జరిగింది తప్ప ఎక్కడ సమస్య లేదని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 411002 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, జవారి , వేరుశెనగ వివిధ రకాల పంట సాగు జరిగిందని, పంట సాగుకు కావలసిన సాగునీటి వినియోగానికి కావలసిన నీటి సరఫరా కి ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ లో 72.4928 టీఎంసీల నీటి నిల్వ ఉందని, రానున్న వేసవికాలంలో జిల్లాలో త్రాగునీటి సాగునీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రబీ సీజన్ కు సంబంధించి త్వరలో కోతలు ప్రారంభం అవుతాయని అప్పటి వరకు సాగు నీటికి ఎక్కడ సమస్యలు లేవన్నారు. తాగు నీటికి సైతం సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తుగానే గోదాములు చూసుకోవడం, అవసరం మేరకు గన్ని బ్యాగులు సమకూర్చుకోవడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులకు వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ అమరేందర్, ఇరిగేషన్ సిఈ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ఈ పార్థసారథి, నీటిపారుదల శాఖ అధికారి మురళి, సివిల్ సప్లై అధికారి నరసింహారావు, వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు బిపిఎల్ డిస్ట్రిబ్యూటర్ సచిన్, తదితరులు పాల్గొన్నారు.

### ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్‌ను

# ముప్పును నివారించొచ్చు

**దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి**

**మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండటం ఎంతో కీలకం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**కొత్తకోటలో సన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం - అదేవిధంగా టిబి రోగులకు ఉచితంగా న్యూట్రిషన్ కిట్ల పంపిణీ**



వనపర్తి బ్యూరో మార్చ్ 13 జనం సాక్షి మహిళల్లో సంభవించే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ మహమ్మారిని తొలి దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవడం ద్వారా ముప్పును నివారిం చగలమని దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి పేర్కొ న్నారు. శు క్రవారం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సన చారి టబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వీరితో పాటు సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, నరసమ్మ, ఎం ఎన్ జె అస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారిని ముందుగా పరీక్షలతో గుర్తించడం ద్వారా ప్రాణాపాయాన్ని నివారిం చగలమని తెలిపారు.

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం కార్యక్రమం కోసం కొత్తకోటను ఎంపిక చేసిన జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్న సన చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, నరసమ్మలు మాట్లాడుతూ మహిళల్లో క్యాన్సర్‌పైన అవగాహన తప్పనిసరిగా ఉండాలని సూచించారు. క్యాన్సర్ మహమ్మారి ముప్పును ముందస్తుగా గుర్తిం చడం ఎంతో ముఖ్యమని తెలియజేశారు. స్క్రీనింగ్ చేయించు కోవడానికి మహిళలు ఎవరు భయపడవద్దని పరీక్షల ద్వారానే తెలుసుకొని చికిత్సకు వెళ్లడం మంచి పరిణామం అని తెలియజేశారు. ఇంట్లో ఆడవాళ్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. తమకు క్యాన్సర్ బాధితుల ఇబ్బంది ఎలా ఉంటుందో తెలుసు కనుకనే గత ఆరేళ్ల నుంచి సన ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

**టీబీ పేషెంట్లకు సనా ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్ల అందజేత**

సనా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తకోటలోని టీబీ రోగులకు రెండు నెలలకు సరిపడా న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సమక్షంలో అందజేశారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో వారికి న్యూట్రిషన్ కిట్ల విషయంలో మరింత సహకారం కూడా అందజేస్తామని వ్యవస్థాపకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని శాలువా, మెమెంటో తో సత్కరించారు. అనంతరం ప్రభుత్వం తరపున సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సత్తయ్య, నరసమ్మలను శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ సునీత పల్లవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, మున్సిపల్ కమిషనర్ సైదులు, తహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి13(జనం సాక్షి): నారాయణపేట జిల్లాలో మార్చి14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగే పదోతరగతి పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.



## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



మెదక్, మార్చి 13 (జనం సాక్షి ): ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శు క్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ సంబంధిత మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మాతృమూర్తికి ఘన నివాళి

వెల్దండ మార్చి 13 (జనంసాక్షి) : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్కా మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన నివాసం కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు. అనంతరం మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జ్యోతి, వెల్జాల్ సర్పంచ్ వెంకటేష్, ముఖ్య నాయకులు బుచ్చిబాబు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్



మల్దకల్ మార్చి 13(జనంసాక్షి)మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను శుక్రవారంమండల తహసీల్దార్ ఝాన్సీరాణి సందర్శించి ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులతో సమావేశమై పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పర్యవేక్షించారు.వీరి వెంట మండల విద్యాధికారి జి సురేష్,చీఫ్ సూపరింటెండెంట్లు విజయశివకుమార్, నాగరాజు,హన్మంతు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



వెల్దండ మార్చి 13 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రంలో శుక్రవారం వెల్దండ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం శాలివాహన సంఘం నాయకులు, మరియు ప్రజా ప్రతినిధులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘ నాయకులు, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు బయటికి రాలేని సమయంలో సామాన్య కుటుంబంలో జన్మించిన ఆమె వాల్మీకి రామాయణాన్ని తెలుగులో అందరికీ అర్థమయ్యే రీతిలో, తెలుగు సాహిత్య చరిత్రలో మహిళా స్వరానికి నాంది పలికిన మహోన్నత వ్యక్తిత్వం కవయిత్రి మొల్లదని అన్నారు. శాలివాహన సంఘం జిల్లా నాయకులు మసిగుండ్ల వెంకటేష్,అధ్యక్షుడు గంగాపురం రమేష్, ఉపాధ్యక్షుడు శేఖర్, కోశాధికారి మల్లేష్, చంద్రశేఖర్, జిల్లెల్ల వెంకటేష్, నాయకులు పుల్లయ్య, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



కొత్తపల్లి మార్చి 13 (జనం సాక్షి) : మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి మండ లం బూనేడ్ గ్రామంలో అక్ర మంగా పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, మద్దూరు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 19 బస్తాలు 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తిగా బునేడ్ గ్రామానికి చెందిన మహ్మద్ ఆదిల్ ను గుర్తించారు. ఈ ఘటనపై డి టి పంచనా మ అనంతరం సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడం, తరలించడం లేదా విక్రయించడం చట్ట విరుద్ధ మని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



# పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్థంభాల ఏర్పాటు

### 16వ వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని

మక్తల్, మార్చి 13 (జనంసాక్షి) : మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో వేసవికాలం ను దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరుకున్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని స్థానిక వార్డు కౌన్సిలర్ అలుకురి పావని తెలిపారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అడిగిన వెంబడే పాడుబడిపోయిన పాత స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారని, ఇందుకు వార్డు సభ్యుల తరఫున ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పైప్ లైన్ పనులు చేపట్టారని, త్వరలోనే మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి 16 వ.వార్డును నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆలుకూరి రవికుమార్, అనంపల్లి రమేష్ ,వల్లంపల్లి గురురాజ్, వినయ్ కుమార్, బుగ్గప్ప, శంకర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బి యం యస్ ఆర్ ఏ పాలమూరు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 13 (జనం సాక్షి )బి యం యస్ అనుసంధాన సంస్థ అయిన భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం మాధవ సదన్ భవన్లో ఎన్నుకోవడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర బి ఎం ఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి అయిన శ్రీ రామ్మోహన్ జి బి ఎం ఎస్ ఆర్ ఏ యొక్క రాష్ట్ర అధ్యక్షులు అయిన శ్రీ పుప్పాల సురేష్ హాజరు అయి, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, బిఎంఎస్ ఆర్ ఏ అధ్యక్షులుగా శ్రీ సి రాఘవేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా శ్రీ శ్రీనివాస రాజు , కార్యదర్శి గా శ్రీ జి కరుణాకర్ మరియు సహ కార్యదర్శులుగా శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ , కోశాధికారిగా కే రాఘవేందర్ మరియు కమిటీ మెంబర్స్ భాస్కర్ రెడ్డి, చక్రపాణి, అశోక్, శ్రీకాంత్, రంజిత్ కుమార్, మద్దిలేటి, ఉదయ్, రాజేష్ లను ఎన్నుకోవడం జరిగింది

## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ

మల్దకల్ మార్చి 13(జనంసాక్షి)పాఠశాల స్థాయిలో పదవ తరగతి మీ జీవితానికి పునాది అని, అందరూ పరీక్షలను బాగా రాయాలని,ఆరోగ్యం కోసం సమతుల ఆహారం తీసుకోవాలని,పరీక్షలవల్ల ఒత్తిడికి గురి కావద్దని,పరీక్ష సమయంలో సమయాన్ని సద్వినియోగం చేసుకొని 100% ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు.శుక్రవారం అమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డిపంపిణీ చేశారు.
కీ.శే. అరుణమ్మ ఉపాధ్యాయురాలు స్మారకార్థం విద్యార్థులకు అమరవాయి గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి పరీక్ష ప్యాడ్లు, స్కేల్స్, పెన్సిల్స్, పెన్స్,ఎరేసర్ లను విద్యార్థులకు పంపిణీ చేసి విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలని ధైర్యం నింపారు.తల్లిదండ్రులకు,పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు అందించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంవిష్ణు,సుమలత,అనిత,ఋషిరాజు,ధనుంజయ, సరిత,ఆనంద్ కుమార్,రవి, ఈరన్న,అరుణ రాణిలు పాల్గొన్నారు.



# సామాజిక ఆర్థిక సర్వే 2026 ట్యాబ్స్ ద్వారా డేటా సేకరణ

### జిల్లా ప్రజలందరూ సహకరించాలి

### ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్, సురేష్



మెదక్, మార్చి 13 (జనం సాక్షి ): సామాజిక ఆర్థిక సర్వే 2026 జనవరి నుండి 2026 డిసెంబర్ వరకు నిర్వహించబడుతుందని ప్రజలందరూ సహకరించాలని ముఖ్య ప్రణాళిక అధికారి . సిహెచ్ సురేష్ చెప్పారు.

మండల ప్రణాళిక మరియు గణాంక అధికారులకు శిక్షణ తరగతులు మెదక్ జిల్లా సిపిఓ కార్యాలయంలో సిపిఓ సిహెచ్.సురేష్ మరియు ఎస్వో బి. పద్మజ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్ సురేష్ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక ఈ సర్వే ద్వారా దేశంలోని ఉపాధి, నిరుద్యోగిత స్థితిగతులు, కార్మిక శక్తి పరిస్థితులు, నమోదు కాని పారిశ్రామిక, వాణిజ్య సేవా రంగాల ఆర్థిక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, ఆ డేటా ఆధారంగా వివిధ విధాన రూపకల్పనలు జాతీయ గణాంకాలు సిద్ధీకరణకు మద్దతు అందించడానికి ఈ సర్వే నిర్వహించబడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి బి.పద్మజ, ఉప గణాంక అధికారులు బి.రవి, యం. శ్రీనివాస్, పి. జ్యోతి మరియు జిల్లాలోని మండల ప్రణాళిక మరియు గణాంక అధికారులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సహకారం

### గృహప్రవేశలకు హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే

### ఆనందం వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు



వనపర్తి బ్యూరో మార్చి 13 జనం సాక్షి
ఎన్నో ఏళ్ల తరబడి సొంత ఇంటి కల నెరవేరక ఎదురుచూస్తూ జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సొంతింటి కలను నిజం చేసింది.తాము ఎన్నో బాధలు అనుభవించామని పాత ఇండ్లలో ఉంటూ ఎప్పుడు కూలిపోతాయి అని ప్రాణాలు అరచేతిలో పట్టుకొని కాలం వెలదీశామని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు వాపోయారు. 5వ వార్డుకు చెందిన జయమ్మ మాట్లాడుతూ తాను ఇల్లు లేక నుంచి పెంచడం మా ఇల్లు రావడంతో మాకెంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ కన్నీళ్లు పెట్టుకొని ఆవేదన వ్యక్తం చేయడం అందరినీ కలిసి వేసింది. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, శరవంద,మాజీ కౌన్సిలర్లు చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం



### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 13 (జనం సాక్షి );
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకున్న మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి యెన్నం హెల్త్ కిట్లు యెన్నం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. మహబూబ్ నగర్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే "ఆరోగ్య మహబూబ్ నగర్"గా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేస్తూ, ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రసవం అనంతరం తల్లులు మరియు శిశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన యెన్నం హెల్త్ కిట్లు, యెన్నం హెల్త్ కార్డులను అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జగం రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోస్గి శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.